జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం



## కరీంనగర్

జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి

బుధవారం | 9 | అక్టోబర్ | 2024 ◆ పేజీలు : 6


## బతుకమ్మ సంబరాలపై సమీక్ష సమావేశంలో ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్



**ఎండపల్లి, అక్టోబర్ 8 (ప్రజాజ్యోతి):** జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం రాజారాంపల్లిలోని స్థానిక ఎస్ఆర్ గార్డెన్స్లో నియోజకవర్గ స్థాయి అధికారులు తో బతుకమ్మ సంబరాలపైన ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ గారు పాల్గొన్నారు. ఈ సమావేశంలో జిల్లా ఆర్ డి ఓ, మండల తహసీల్దార్లు ఎంపీడీవోలు, పంచాయితీ సెక్రటరీలతో బతుకమ్మ ఉత్సవాల నిర్వహణ పైన తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...బతుకమ్మ ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని, బతుకమ్మ ఉత్సవాల నిర్వహణలో అధికారులు సమన్వయంతో పనిచేయాలనీ, మహిళలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని, బతుకమ్మ ఘాట్ల వద్ద లైటింగ్, మంచినీటి సదుపాయం, టెయిలెట్లు వంటి ఏర్పాట్లను పూర్తి చేయాలనీ తెలిపారు.. ఈ కార్యక్రమంలో అధికారులు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## భూ కేటాయింపు ప్రక్రియ పూర్తి చేయాలి

### – జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

### – అభివృద్ధి పనులకు భూ కేటాయింపులపై అధికారులతో రివ్యూ నిర్వహించిన జిల్లా కలెక్టర్



**రామగిరి, అక్టోబర్ 8, ప్రజాజ్యోతి** మంథనిలో చేపట్టిన అభివృద్ధి పనులకు సంబంధించి అవసరమైన భూ కేటాయింపు ప్రక్రియ పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మంథని రెవెన్యూ డివిజన్ అధికారి కార్యాలయంలో మంథని అభివృద్ధి పనులకు భూ కేటాయింపులపై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీతో కలిసి సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, మంథనిలో ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులకు అవసరమైన భూ కేటాయింపు ప్రక్రియ పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. అభివృద్ధి పనులకు గుర్తించిన ప్రభుత్వ భూములను సంబంధిత శాఖలకు బదలాయించాలని కలెక్టర్ పేర్కొన్నారు. మంథనిలో కమ్యూనిటీ హెల్త్ సెంటర్ నిర్మాణానికి 3 ఎకరాలు, తహసిల్దార్, రెవెన్యూ డివిజన్ అధికారి, రోడ్లు భవనాల శాఖ కార్యాలయం భవనాల నిర్మాణాలకు 2 ఎకరాల 21 గుంటలు, కళాభారతి నిర్మాణానికి 8 గుంటలు, కమ్యూనిటీ హాల్ భవనం, ఆర్ &బీ అతిథి గృహం నిర్మాణానికి ఎకరం, విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణానికి 30 గుంటలు, అడవి సోమనిపల్లిలో సమీకృత గురుకులాల నిర్మాణానికి 25 ఎకరాల ప్రభుత్వ భూమి గుర్తించి సంబంధిత శాఖలకు బదలాయించాలని కలెక్టర్ రెవెన్యూ అధికారులను ఆదేశించారు. మంథని పట్టణంలో దేవాదాయ శాఖ పరిధిలో అనుకూలమైన భూములు ఉంటే వాటికి ప్రస్తుతం మార్కెట్ విలువను సదరు దేవాలయానికి చెల్లించి అభివృద్ధి పనులకు కేటాయించాలని కలెక్టర్ అధికారులకు ఆదేశించారు. ఈ సమావేశంలో మంథని రెవెన్యూ డివిజన్ అధికారి వి.హనుమా నాయక్, మంథని మున్సిపల్ చైర్ పర్సన్ రమాదేవి, మున్సిపల్ కమిషనర్, ఈఈ ఆర్&బీ భావ్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## మానసిక ఆరోగ్య బ్రోచర్ ఆవిష్కరణ

### తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మానసిక ఆరోగ్య సదస్సులు

### వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ



**కరీంనగర్ బ్యూరో, అక్టోబర్ 8, ప్రజాజ్యోతి** ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం సందర్భంగా అక్టోబరు పది నుండి వారం రోజుల పాటు తెలంగాణ సైకలాజికల్ అసోసియేషన్ మరియు సండోజి హెల్త్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని వర్గాల వారిని మానసికంగా చైతన్య పరిచేందుకు తలపెట్టిన మానసిక ఆరోగ్య అవగాహన సదస్సులకు సంబంధించిన పూర్తి వివరాలతో తెలంగాణ సైకలాజికల్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ప్రముఖ సీనియర్ సైకాలజిస్ట్ డాక్టర్ ఎం.ఏ.కరీం, డాక్టర్ ఏ.రాకేష్‌కుమార్, డాక్టర్ కృష్ణగోపాల్ బండారి సంయుక్తంగా రూపొందించిన మానసిక ఆరోగ్య బ్రోచర్‌ను సోమవారం సాయంత్రం రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ తెలంగాణ రాష్ట్ర సెక్రటేరియట్ లోని తన కార్యాలయంలో ఆవిష్కరించారు. ప్రపంచ మానసిక ఆరోగ్య సమాఖ్య సూచనల మేరకు ప్రతి సంవత్సరం అక్టోబర్ పదిన ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవాన్ని గ్లోబల్ క్యాంపెయిన్ లో భాగంగా నిర్వహిస్తారు. ప్రపంచ మానసిక ఆరోగ్య సమాఖ్య సూచించిన అధికారిక థీమ్ ప్రకారము 'పని ప్రదేశంలో మానసిక ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇవ్వడానికి ఇది సమయం' అనే అంశంపై మానసిక రుగ్మతలను నివారించేందుకు తక్షణ అవసరాన్ని హైలైట్ చేస్తు పని-సంబంధిత ఒత్తిళ్ల కారణంగా ఎక్కువ మంది వ్యక్తులు ఒత్తిడి, ఆందోళన, నిరాశను అనుభవిస్తున్నందున వారిలో మానసిక ప్రశాంతత క్షీణిస్తున్నది. మానసిక ఆరోగ్యం పట్ల అందరికీ అవగాహన తప్పనిసరని, ప్రశాంతమైన జీవన విధానాన్ని వయసుతో సంబంధం లేకుండా అందరూ అమలు చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ సైకలాజికల్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ప్రముఖ సీనియర్ సైకాలజిస్ట్ డాక్టర్ ఎం.ఏ.కరీం సమయ సూచికతో పాటు వారోత్సవాల సందర్భంగా నిర్వహించే వివరాలు తెలిపారు. ఈ నెల పదవ తేదిన పిల్లలకు, పదకొండున టీనేజ్ వారికి, పన్నెండున యువతీ యువకులకు, పదమూడో తేదీన బాలికలు మరియు స్త్రీలకు, పదునాల్గో తేదిన విద్యార్థులు, నిరుద్యోగులకు, పదిహేనో తేదిన తల్లిదండ్రులకు వారోత్సవాల ముగింపు రోజు పదహారో తేదిన వయోవృద్ధుల కొరకు విడివిడిగా మానసిక ఆరోగ్య ఉపయోగాలు, మానసిక ఆరోగ్య అవగాహన సదస్సులను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మానసిక ఆరోగ్య సమస్యల పరిష్కారం కొరకు ఉచిత కన్సల్టేషన్, కౌన్సెలింగ్ సేవల కొరకు హెల్ప్ లైన్ నెంబర్ 94404 88571 లేదా 04035717915 నెంబర్లపై ప్రతి రోజు ఉదయం తొమ్మిది గంటల నుండి రాత్రి తొమ్మిది గంటల వరకు సంప్రదించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ సైకలాజికల్ అసోసియేషన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మానసిక నిపుణులు పాల్గొన్నారు.

## ఆర్జీ-3 జీఏం కార్యాలయంలో విజిలెన్స్ ప్రత్యేక నిఘా..?

### - ఒక చిన్న స్థాయి ఉద్యోగిపై డేగ కన్ను




**రామగిరి, అక్టోబర్ 08 (ప్రజాజ్యోతి):** సింగరేణి సంస్థ ఆర్జీ-3 డివిజన్‌లో విజిలెన్స్ విచారణ కొనసాగుతుందా అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. ఆర్జీ-3 జీఏం కార్యాలయంలో పనిచేస్తున్నా ఒక చిన్న స్థాయి ఉద్యోగి పాలడుతున్న అవకతావకలపై విజిలెన్స్ డేగ కన్నుతో చూస్తున్నట్లు వినికిడి. అతను చేస్తున్న ప్రతి పనులను, కార్యకలాపాను పూర్తిగా కులాంకుషంగా వివరాలను సేకరిస్తున్నట్లు సమాచారం. పూర్తి వివరాలు త్వరలో మీ 'ప్రజాజ్యోతి"లో..

## ఈనెల 13 వ తేదీ నుంచి నడవనున్న కాజీపేట - దాదర్ రైలు

### - రైలు నడపాలని రైల్వే మంత్రి, అధికారులను పలుమార్లు కోరిన ఎంపీ అర్వింద్

### - ఇటీవల అతి త్వరలో రైలు అందుబాటులో వస్తుందని ఎంపీ కి తెలిపిన మంత్రి అశ్విని వైష్ణవ్

### - హర్షం వ్యక్తం చేస్తున్న ప్రజలు






**కోరుట్ల, అక్టోబర్ 8, ప్రజాజ్యోతి** గత తొమ్మిది నెలల నుండి అయోధ్య ప్రయాణికుల కోసం రద్దు చేయబడ్డ కాజీపేట – దాదర్ (07195/96) రైలు ఎట్టకేలకు మళ్లీ పట్టాలెక్కనుంది. దీంతో నిజామాబాద్ పార్లమెంట్ లోని జగిత్యాల, కోరుట్ల, మెట్ పల్లి, ఆర్మూర్, నిజామాబాద్ ప్రాంతాల నుండి వివిధ పనుల అవసరాలకు ముంబై వెళ్లనున్న ప్రయాణికుల బాధలు తప్పనున్నాయి. గత తొమ్మిది నెలల క్రితం అయోధ్య కొరకు రద్దు చేయబడ్డ ఈ రైలు నడపాలన్న డిమాండ్ గత కొంతకాలంగా వినిపిస్తోంది . ఇట్టి రైలును పునరుద్ధరించాలని నిజామాబాద్ పార్లమెంట్ సభ్యుడు అర్వింద్ రైల్వే మంత్రిని అశ్విని వైష్ణవ్ ను, ఉన్నతాధికారులను పలుమార్లు కోరిన సంగతి తెలిసిందే . గత 15 రోజుల క్రితం ఢిల్లీ పర్యటనలో ఉన్న ఎంపీ అర్వింద్ మరో మారు రైల్వే మంత్రిని కలిసి ఎట్టి పరిస్థితుల్లో రైలు ప్రారంభించేలా తగిన చర్యలు చేపట్టాలని మంత్రిని కోరారు. అట్టి భేటీ లోనే అది కొద్ది రోజుల్లో ఈ రైలు పునప్రారంభిస్తామని మంత్రి హామీ ఇచ్చారు. దానికనుగుణంగా రైల్వే ఉన్నతాధికారులు కాజీపేట –దాదర్ (07195/96) రైలును మొదట నవంబర్ 28వ తారీకు వరకు పొడిగించారు. విషయం తెలుసుకున్న అర్వింద్ ఈ రైలును నిరంతరం రెగ్యులర్ ట్రైన్ గా నడిపించాల్సిందేనని రైల్వే అధికారులను పట్టుపట్టారు. దీంతో ఎంపీ అర్వింద్ కోరిక మేరకు ఈ రైలు జనవరి 30వ తేదీ వరకు పొడిగిస్తున్నట్టు రైల్వే అధికారులు తాజాగా ఉత్తర్వులు ఇచ్చారు. తాజా ఉత్తర్వుల పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ ఎంపీ అర్వింద్ కు ధన్యవాదాలు తెలిపారు.

# బతుకమ్మ ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే

**కొడిమ్యాల, అక్టోబర్ 8, (ప్రజాజ్యోతి):**

మండల కేంద్రంలో జరుగనున్న సద్దుల బతుకమ్మ వేడుకల ఏర్పాట్లను ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మంగళవారం రోజున పరిశీలించారు.పంచాయితీ అధికారులకు ఎమ్మెల్యే తగు ఆదేశాలు జారీచేశారు.ఎమ్మెల్యే నిధుల నుండి మంజూరు చేసిన 5 హైమాస్ లైట్లను ఈ సందర్భంగా ప్రారంభించడం జరిగింది. కార్యక్రమంలో ఎంపిడివో స్వరూప,మండల కాంగ్రెస్ అధ్యక్షుడు చిలువేరి నారాయణ గౌడ్,ప్యాక్స్ చైర్మన్ రాజనర్సింగరావు,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గడ్డం జీవన్ రెడ్డి,ముత్యం శంకర్,చంద్రమోహన్ రెడ్డి,జామల్పూరి రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.



## అనాధ చిన్నారులమధ్య ఘనంగా నగునూరి రాజేందర్ జన్మదిన వేడుకలు





**కరీంనగర్ బ్యూరో, అక్టోబర్ 8, ప్రజాజ్యోతి**


కరీంనగర్ పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు నగునూరి రాజేందర్ జన్మదిన వేడుకలు పట్టణములోని బాలసదనంలోని అనాథ చిన్నారుల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అనాధ చిన్నారులతో కేక్ కట్ చేయించి , అనంతరం వారికి పుస్తకాలు, పెన్నులు, బిస్కెట్స్ లు పంపిణీ చేశారు. పట్టణ ఆర్యవైశ్య సంఘం కోశాధికారి సుద్దాల వెంకటేష్, అదనపు కార్యదర్శి కొంజర్ల శ్రీకాంత్ ఆధ్వర్యములో నిర్వహించిన ఇట్టి కార్యక్రమంలో రేగురి మారుతీ, పుల్లూరి తదితరులు అశోక్ పాల్గొన్నారు.

## కొత్తపల్లి సబ్ స్టేషన్ పరిధిలో విద్యుత్ అంతరాయం

**జమ్మికుంట, అక్టోబర్ 8, ప్రజా జ్యోతి**

జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని కొత్తపల్లి సబ్ స్టేషన్ లో 132కెవి/11 కెవి అత్యవసర మరమ్మతుల కారణంగా నేడు జమ్మికుంట మండలం తో పాటు ఇల్లందకుంట మండలం లో మధ్యాహ్నం 2 గంటల నుండి 4 గంటల వరకు విద్యుత్ అంతరాయం కలుగుతుందని, వినియోగదారులు సహకరించాలని ఏడీఈ రాజేందర్ కోరారు.

## అనారోగ్యంతో వ్యక్తి ఆత్మహత్య



**కొడిమ్యాల, అక్టోబర్ 8, ప్రజాజ్యోతి**

అనారోగ్యంతో మద్యానికి బానిసై వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మంగళవారం రోజు చోటు చేసుకుంది.స్థానిక ఎస్సె సందీప్ తెలిపిన వివరాల ప్రకారం కొడిమ్యాల మండలం నాచుపల్లి గ్రామానికి చెందిన గోలి సదానందం (48) అనే వ్యక్తి గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్నాడని ఈ క్రమంలో మద్యానికి బానిసై గత రెండు రోజుల నుంచి ఇంట్లో కుటుంబ సభ్యులు ఎవరు లేని సందర్భంలో చున్నీతో ఇంట్లోనే ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు.మృతుని భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

## అమ్మవారికి వెండి కిరీటం కానుకగా సమర్పించిన లక్ష్మీదేవి పల్లె గల్ఫ్ వాస్తవ్యులు

**జగిత్యాల్, అక్టోబర్ 8, ప్రజా జ్యోతి**

జగిత్యాల జిల్లా లక్ష్మీదేవి పల్లె గ్రామంలో దుర్గాదేవి శరన్నవరోత్సవాలు సందర్భంగా లక్ష్మీదేవిపల్లె గల్ఫ్ అసోసియేషన్ వారు అమ్మవారికి వెండి కిరీటం ఇవ్వడం జ రిగిన ది. దాన్ని ఈరోజు పూజ చేసి దుర్గాదేవికి అమ్మవారికి ధరించడం జరిగింది. మీ అందరికీ అమ్మవారి కరుణ కృప కటాక్షాలు ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాము.



## ఇందిరా మహిళా శక్తి క్యాంటిన్ ప్రారంభం




**కోరుట్ల, అక్టోబర్ 8, ప్రజాజ్యోతి**

కోరుట్ల పట్టణం లోని మున్సిపల్ కార్యాలయ ఆవరణలో ఇందిరా మహిళా శక్తి క్యాంటిన్ ను మున్సిపల్ చైర్ పర్సన్ అన్నం లావణ్య, వైస్ చైర్మన్ గడ్డమీది పవన్ కమీషనర్ బట్టు తిరుపతి ప్రారంభించారు.ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ ఇలాంటి మహిళా శక్తి క్యాంటిన్ జిల్లాలోనే మొదటి సారి గా కోరుట్ల ప్రారబించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమములో,మున్సిపల్ కమిషనర్ బట్టు తిరుపతి కౌన్సిలర్లు , అన్నం లావణ్య అనిల్, గడ్డం మీది పవన్, ఎంబేరి నాగభూషణం, మోర్తాడ్ లక్ష్మీనారాయణ, ఆడెపు మధు, సంఘ లింగం, సోకరబీ, ఎన్ హెచ్ ఎఫ్ షాహద్ అలీ, నాయకులు,ప్రజ ప్రతినిధులు,ఆర్పీ లు,మెప్మా సిబ్బంది ,మున్సిపల్ సిబ్బంది ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## 30 సంవత్సరాలుగా వంశ పారంపర్యంగా అమ్మవారి పూజలు నిర్వహిస్తున్న రవి ఠాగూర్ కుటుంబ సభ్యులు



**హుజూరాబాద్, అక్టోబర్ 8, ప్రజా జ్యోతి**

కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలోని 24వ వార్డు గణేష్ నగర్ లోని వంశపర్యంగా తండ్రిగారైన రవి ఠాగూర్ కుమారులు, రాజేష్ ఠాగూర్, రాకేష్ ఠాగూర్ వీరి ఆధ్వర్యంలో గత 30 సంవత్సరాలు నుండి మహారాష్ట్రలోని నాగపూర్ నుండి దుర్గామాత అమ్మవారిని తీసుకువచ్చి తమ కుటుంబ సభ్యులతో కలిసి పూజలు నిర్వహిస్తున్నారు. మంగళవారం భవాని మాల వేసిన భక్తులతో అమ్మవారికి పూజలు నిర్వహించినారు. అనంతరం మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించినారు.ఈ కార్యక్రమానికి తహసీల్దార్ రమేష్, మున్సిపల్ చైర్మన్ తక్కల్లపల్లి రాజేశ్వరరావు, వ్యవసాయ మార్కెట్ కార్యదర్శి మల్లేష్, వార్డ్ కౌన్సిలర్ సాయిని రమ కుమారుడు రవి, బిజెపి ఎస్సీ మోర్చా జిల్లా కార్యదర్శి రాజేష్ ఠాగూర్, బిజెపి పట్టణ కార్యదర్శి రాకేష్ ఠాగూర్,కార్యదర్శి మోడం రాజు,నాంపల్లి అనిల్,ఎండి రాజ్,విజయేందర్, నాగపురి విజయ్,ఎండి ఫర్ మొహమ్మద్,భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన వారికి అమ్మవారి దయ ఎల్లవేళలా ఉండాలని అష్ట ఐశ్వర్యాలు కలగాలని, అమ్మవారి కృప ఎల్లవేళలా ఉండాలని వచ్చిన భక్తులు కోరారు.

## సనాతన ధర్మ పరిరక్షణ బోర్డుపర్పాటుకై నేడు కోరుట్లలో భారీ ర్యాలీ



**కోరుట్ల, అక్టోబర్ 8, ప్రజాజ్యోతి**

కోరుట్ల పట్టణంలో నేడు సనాతన ధర్మ పరిరక్షణ హిందూ ఐక్యవేదిక ఆధ్వర్యంలో సనాతన ధర్మ పరిరక్షణ బోర్డు ఏర్పాటుకై నేటి భారీ ర్యాలీలో హిందూ బంధువులు సనాతన ధర్మ పరిరక్షకులు అందరూ ఈ ర్యాలీలో అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హైందవ సాంప్రదాయాలు హిందూ దేవాలయాలను కాపాడడానికి సనాతన ధర్మ పరిరక్షణ బోర్డు ఏర్పాటు చేయాల్సిన అవసరం కచ్చితంగా ఉంది సనాతన హైందవ ధర్మం పాటించడం ప్రతి హిందువు విద్యుక్త ధర్మం అందుకే చేయి చేయి కలుపుదాం తరాల జాడ్యాన్ని తరుముదాం వెయ్యిల ఏండ్ల అన్యక్రాంతానికి ఎన్నో అణచివేతలు ఎదుర్కొన్న మన సనాతన హిందూ ధర్మన్ని పరిరక్షించుకోవాల్సిన కర్తవ్యం మన అందరి పైన ఉంది, ఈ కార్యక్రమానికి వ ముఖ్య అతిథులుగా శ్రీ శ్రీ శ్రీ సద్గురు మహాదేవ్ స్వామిజీ,శ్రీ శ్రీ శ్రీ విశోఖ తీర్థ స్వామిజీ,శ్రీ శ్రీ శ్రీ జగదీశ్వరానంద గిరీ స్వామిజీ, లు పాల్గొంటారు అని పేర్కొన్నారు.

# ఏసిపి చేతుల మీదుగా యాంటీ డ్రగ్స్ అవేర్నెస్ సిడి ఆవిష్కరణ

**సాహితి ఫౌండేషన్ చేస్తున్న కార్యక్రమాలను అభినందించిన హుజురాబాద్ ఏసిపి శ్రీనివాస్ జి**

**-మాదకద్రవ్యాల నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి**

*హుజురాబాద్, అక్టోబర్ 8, ప్రజా జ్యోతి*



సాహితి ఫౌండేషన్ చైర్మన్ రాముల కుమార్ ఆదేశాల మేరకు మాదకద్రవ్యాల నిర్మూలనకు సంబంధించిన పాటల సీడీని హుజురాబాద్ ఏసిపి శ్రీనివాస్‌జీచేతులమీదుగాఫౌండేషన్‌కోఆర్డినేటర్లు కొండం శ్రీధర్ రెడ్డి, మహమ్మద్ అంకుష్ ఆధ్వర్యంలో ప్రముఖ కవి గాయకుడు రచయిత మేకల నవీన్ కుమార్ రాసి పాడిన " భరతమాత ముద్దుబిడ్డలారాదేశాన్నికాపాడేపౌరులారా " అనే పాటల సిడిని హుజురాబాద్ ఏసిపి కార్యాలయంలో మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సాహితీ ఫౌండేషన్ చేస్తున్న సామాజిక కార్యక్రమాలను ఏసిపి శ్రీనివాస్ జి అభినందించారు.భవిష్యత్తులో సమాజ చైతన్యంకోసంమరిన్నికార్యక్రమాలు చేపట్టాలని తమ వంతుగా సహకారం అందిస్తామని ఫౌండేషన్ సభ్యులను అభినందించారు.ఈ కార్యక్రమంలో మహమ్మద్ రఫీ, నవీన్ పాల్గొన్నారు.

# హుజురాబాద్ లో అగ్నిగుండాలు వద్దు నిండు చెరువులు కావాలి

**కబ్జా అయిన శిఖం భూముల రికవరీ బాధ్యత యంఎల్ఎ తీసుకోవాలి**

**ముదిరాజ్ మహాసభ జిల్లా ఉపాధ్యక్షుడు కొలిపాక సమ్మయ్య ముదిరాజ్**

*హుజురాబాద్, అక్టోబర్ 8, ప్రజా జ్యోతి*

హుజురాబాద్ నియోజకవర్గంలో చెరువులు, కుంటలను నమ్ముకొని వేలాది మత్స్యకార కుటుంబాలే కాక అనేక రైతు కుటుంబాలు జీవిస్తున్నారని. అలాంటి చెరువులను మట్టితో నింపి అక్రమంగా కబ్జాలు చేసిన వారిపైక్రిమినల్‌కేసులుపెట్టించికబ్జాఅయినభూములను రికవరీ చేయించి ఈ నియోజకవర్గ పరిధిలోని చెరువులన్నిటికి పునర్ వైభవం తీసుకువచ్చేందుకు ఈ ప్రాంత యంఎల్ఎ పాడి కౌశిక్ రెడ్డి కృషి చేయాలని మంగళవారం హుజురాబాద్ పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ముదిరాజ్ మహాసభ ఉమ్మడికరీంనగర్‌జిల్లాఉపాధ్యక్షుడు,బిఆర్ఎస్‌పార్టీ సీనియర్ నాయకుడు కొలిపాక సమ్మయ్య ముదిరాజ్ కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ నియోజవర్గంలో అన్ని వర్గాల ప్రజల మద్దతుతో యంఎల్ఎగాగెలిచినకౌశిక్‌రెడ్డి ఈప్రాంతభవిష్యత్తును మత్స్యకారుల దుర్భర జీవితాలను దృష్టిలో ఉంచుకుని కబ్జాలకు గురైన చెరువులపై సర్వేలు చేసేలా సంబంధిత అధికారులను ఆదేశించాలని సమ్మయ్య విజ్ఞప్తి చేశారు.ఈసర్వేలలో ఎవరైనా పేదవారికినష్టం జరిగితే వారికి ప్రభుత్వం మెడలు వంచి డబుల్ బెడ్ రూం ఇండ్లు ఇప్పించి వారిని ఆదుకునే ప్రయత్నం చేయాలి గాని హుజురాబాద్ ను అగ్నిగుండం చేస్తాం అధికారులను ఆగం చేస్తాం అనడం ఉన్నతమైన యంఎల్ఎ పదవిలో ఉన్న మా కౌశిక్ రెడ్డి అన్నకు సమంజసం కాదని సమ్మయ్య అభిప్రాయ పడ్డారు. నిండు చెరువులలో మట్టిని వేస్తే అది మత్స్యకారులు తినే కంచంలో వేసినట్టని గుర్తు చేశారు. హుజురాబాద్ లో ఇప్పటికే ఎంతో నీటి ఎద్దడి ఉందని అలాగే ఈ చెరువుల పునరుద్ధరణ చేయకపోతే వేలాది మత్స్య కారకుటుంబాలు జీవనోపాధి కోల్పోతారని భవిష్యత్తులో



హుజురాబాద్ లో నీటి సమస్య తీవ్రం అవుతుందని అందుకే హుజురాబాద్ లో అగ్నిగుండాలు వద్దు నిండు చెరువులు కావాలని ఇది హుజురాబాద్ ప్రజల ఉమ్మడి అభిప్రాయమని సమ్మయ్య ముదిరాజ్ తెలిపారు.

# వినూత్న టూ-వీలర్ లోన్ సొల్యూషన్ ను ప్రారంభించిన శ్రీరామ్ ఫైనాన్స్

**తెలంగాణలో "టూ-వీలర్ లోన్ ఎలిజిబిలిటీ వోచర్"**

**ద్విచక్ర వాహన కొనుగోలుదారుల కోసం ప్రత్యేక కార్యక్రమం**

**కస్టమర్ లు కొన్ని నిమిషాల్లోనే తమ లోన్ అర్హతను ముందస్తుగా చెక్ చేసుకోగలరు**

**డీలర్ షిప్ లో 10 నిమిషాల్లో ఫార్మాలిటీలను పూర్తి చేయడంలో వోచర్ సహాయపడుతుంది**

**కస్టమర్ లు తమ కలల ద్విచక్ర వాహనాన్ని 24 గంటల్లో పొందడానికి మద్దతునిస్తుంది**

*కరీంనగర్ బ్యూరో, అక్టోబరు 8, ప్రజాజ్యోతి*

శ్రీరామ్‌గ్రూప్ కుచెందినఫ్లాగ్ షిప్ కంపెనీశ్రీరామ్‌ఫైనాన్స్‌లిమిటెడ్ మంగళవారం "టూ వీలర్ లోన్ ఎలిజిబిలిటీ వోచర్"ను ప్రారంభించినట్లు ప్రకటించింది, ఇది వినూత్నమైన, మొట్టమొదటిసారిగా ద్విచక్ర వాహన రుణ పరిష్కారం. ఈ పండుగ సీజన్ లో తమ కలల ద్విచక్ర వాహనాన్ని కొనుగోలు చేయాలని చూస్తున్న వినియోగదారులను దృష్టిలో పెట్టుకొని వినూత్నటూ-వీలర్‌లోన్‌సొల్యూషన్ ను ప్రారంభించమన్నారు.ఈ సందర్భంగా శ్రీరామ్ ఫైనాన్స్ మేనేజింగ్‌డైరెక్టర్,చీఫ్‌ఎగ్జిక్యూటివ్‌ఆఫీసర్ వై ఎస్ చక్రవర్తి మాట్లాడుతూ,టూ-వీలర్ లోన్ ఎలిజిబిలిటీ వోచర్ ను పరిచయం చేయడం మాకు గర్వకారణమని, ఇది వినియోగదారులందరికీ ద్విచక్ర వాహనాలు కొనుగోలు చేయడానికి గొప్ప ప్రయోజనాన్ని అందిస్తుందన్నారు. దసరా, దీపావళి పండుగ సీజన్ లో, శ్రీరామ్ ఫైనాన్స్ తెలంగాణలోనే అతిపెద్ద ద్విచక్ర వాహన డీలర్ గా ఉందనీ, ఈ చొరవతెలంగాణలో మన స్థానాన్ని పెంచుకోవడానికి సహాయపడుతుందన్నారు.వినియోగదారులు సాధారణంగా కొనుగోలు చేయడానికి ముందు వారి ఎంపికలను పరిగణలోకి తీసుకోవడానికి,విస్తృతమైన పరిశోధనను నిర్వహించడానికి చాలా సమయం తీసుకుంటారన్నారు. కానీ ప్రజలు తరచుగా ఆర్థిక భాగాన్ని మరచిపోతారు,ఇదిరుణదాతనుఎన్నుకునేటప్పుడు ఆందోళన కలిగిస్తుంది. తాము ఎంచుకున్న ద్విచక్రవాహనం కోసం రుణం పొందేందుకు అర్హత ఉందో లేదో చెక్ చేసుకోవచ్చని చాలా మందికి తెలియదు. కస్టమర్ లు టూ-వీలర్ లోన్ ఎలిజిబిలిటీ వోచర్తో వారి రుణ అర్హతను ముందుగా ధృవీకరించవచ్చు అన్నారు. ఫైనాన్సింగ్ అందుబాటులో ఉందని వారికి జ్ఞానాన్ని అందించి, వారి ఆదర్శ ద్విచక్ర వాహనాన్ని పొందేందుకు వీలు కల్పిస్తుందన్నారు. టూ-వీలర్ లోన్ ఎలిజిబిలిటీ వోచర్ ద్విచక్ర వాహన రుణం కోసం కస్టమర్ అతను/ఆమె అర్హత పొందారో లేదో, అర్హత మొత్తం, వడ్డీ రేటు, ఆతర్వాత రుణం యొక్క కాల వ్యవధిని తెలుసుకోవడానికి తీసుకునే సమయాన్నితగ్గించడానికిరూపొందించబడిందని, కస్టమ ర్ లు శ్రీరామ్ ఫైనాన్స్‌వెబ్ సైట్ లేదాశ్రీరామ్‌వన్ యాప్ లో, తమ గురించి తాము కొనుగోలు చేయాలనుకుంటున్న ద్విచక్ర వాహనం గురించి ప్రాథమిక వివరాలను పూరించాలి, క్షణాల్లో డౌన్ పేమెంట్ మొత్తం, లోన్ అర్హతతో సహా లోన్ మొత్తానికి సంబంధించిన సమాచారాన్ని పొందుతారాన్నారు. అప్పుడు వారుచేయాల్సిందల్లావారిటూ-వీలర్ లోన్ ఎలిజిబిలిటీ వోచర్ ని డౌన్ లోడ్ చేసుకొని లోన్ అప్లికేషన్ అప్రూవల్ కోసం అవసరమైన డాక్యుమెంట్లతో పాటు డీలర్ షిప్ లోని శ్రీరామ్ ఫైనాన్స్ ప్రతినిధికి సమర్పించాలి, ఈ ప్రక్రియ సాధారణంగా 10 నిమిషాల్లో పూర్తవుతుందన్నారు. లోన్ 24 గంటలలోపు పంపిణీ చేయబడుతుందన్నారు. కస్టమర్ తన కలల ద్విచక్ర వాహనాన్ని ఇంటికి తీసుకెళ్ళవచ్చన్నారు.శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, వారి టార్గెట్ ప్రేక్షకులతో టూ-వీలర్ లోన్ ఎలిజిబిలిటీ వోచర్ ను ప్రోత్సహించడానికి, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, ఛత్తీస్ గఢ్, మహారాష్ట్ర, పంజాబ్, రాజస్థాన్, గుజరాత్, తెలంగాణ,పశ్చిమ బెంగాల్ వంటి 12 రాష్ట్రాలలో విస్తృత డిజిటల్, ఆఫ్ లైన్ ప్రచారాన్నిప్రమోట్ చేయడానికిప్లాన్‌చేసిందని సోషల్ మీడియాలో కూడా ఇన్ ఫ్లుయెన్సర్ ప్రచారం ద్వారా ప్రోమోలకు మద్దతు లభిస్తోందన్నారు.ఈ ప్రచారంలో తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, ఉత్తరప్రదేశ్, మహారాష్ట్ర, పంజాబ్ మరియు రాజస్థాన్ రాష్ట్రాల్లో హీరో, సుజుకి, టీవీస్, యమహా,రాయల్ ఎన్ ఫీల్డ్ వంటి భాగస్వామ్యంతో ఎక్స్ఛేంజ్ లోన్ మేళాలు కూడా ఉన్నాయన్నారు.

# ఘనంగా తపాలశాఖ వారోత్సవాలు



*హుజురాబాద్, అక్టోబర్ 8, ప్రజాజ్యోతి*

తపాల శాఖ వారోత్సవాలు ఈ నెల 7 నుండి 11 వరకు దేశమంతటా నిర్వహించడం జరుగుతుందని, ఈ నేషనల్ పోస్టల్ వీక్ లో భాగంగా హుజురాబాద్ ప్రధాన తపాలా కార్యాలయంలో జాతీయ ఫిలాటెలీ దినోత్సవంనుహుజురాబాద్ అసిస్టెంట్ సూపర్డెంట్ ఏ మోహన్, పోస్ట్ మాస్టర్ పి. అమర్నాథ్ రెడ్డిలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఫిలాటెలీ స్టాంపులను ప్రదర్శనకు ఉంచారు. కింగ్స్ ఆఫ్ హాబీగా " స్టాంపులు సేకరించడం (ఫిలాటెలీ) " అని మోహన్ తెలిపారు. ఈ స్టాంపుల ప్రదర్శనకి విచ్చేసిన విద్యార్థులకు ఫిలాటెలీ గురించి వివరించి. విద్యార్థులతో 20 ప్రశ్నలతో కూడిన ఫిలాటెలీ ఎగ్జామ్ నిర్వహించారు. పరీక్ష అనంతరం విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ సూపర్ఇంటెండెంట్ ఏ మోహన్, హుజురాబాద్ పోస్ట్ మాస్టర్ పి అమర్నాథ్ రెడ్డి, మిగతా తపాలా సిబ్బంది పాల్గొన్నారు.

# పి ఆర్ టి యు రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా పైడిపల్లి చంద్రమోహన్

*జమ్మికుంట, అక్టోబర్ 8, ప్రజా జ్యోతి*



జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని ధర్మారం గ్రామానికి చెందిన పైడిపల్లి చంద్రమోహన్ పి ఆర్ టి యు రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. ఓదెల మండలం గుంపుల ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పని చేస్తున్న పైడిపల్లి చంద్రమోహన్ ను పి ఆర్ టి యు రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఎన్నుకున్నారు. ఈసందర్భంగా చంద్రమోహన్ మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తూ సమస్యల పరిష్కారానికి తన వంతు ప్రయత్నం చేస్తానని నాకు ఈ అవకాశం కల్పించిన జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సురేష్ గండు కృష్ణమూర్తి లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు...ఉపాధ్యక్ష పదవితో నాపై మరింత బాధ్యత పెరిగిందని రాబోయే రోజుల్లో ఉపాధ్యాయుల సమస్యలపై పిఆర్టియు పక్షాన పోరాటం చేస్తామని ఆయన తెలిపారు. ఈ అవకాశం కల్పించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలుపుతున్నట్లు చంద్రమోహన్ ఒక ప్రకటన తెలిపారు.

# పీఆర్టీయూ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడిగా నాంపెల్లి రాజ్ కుమార్

*రామగిరి, అక్టోబర్ 8, ప్రజాజ్యోతి*



కామన్‌పూర్ మండలం ముల్కలపల్లి గ్రామ ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయునిగా పనిచేస్తున్న నాంపల్లి రాజ్ కుమార్ ప్రోగ్రెసీవ్ రికగనైజడ్ టీచర్స్ యూనియన్ తెలంగాణ స్టేట్ (పీఆర్టీయూటీఎస్) రాష్ట్రఅసోసియేట్ అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. హైదరాబాద్ లో జరిగిన పీఆర్టీయూ టీఎస్ 35వ రాష్ట్ర కౌన్సిల్ సమావేశాల్లో పీఆర్టీయూ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడిగా నాంపెల్లి రాజ్ కుమార్ ను ఏకగ్రీంగా ఎన్నుకున్నట్లు పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు కర్రు సురేష్ ప్రధాన కార్యదర్శి గుండు కృష్ణమూర్తి తెలిపారు. ఈ సందర్భంగా రాజ్ కుమార్అట్లాడుతూ సంఘ ప్రతిష్టకు కృషి చేస్తానని, పదవి మరింత బాధ్యతను పెంచిందని పేర్కొన్నారు. రాజ్ కుమార్ నియామకం కావడం పట్ల మండల అధ్యక్షుడు గసిగంటి రమేష్, ప్రధాన కార్యదర్శి వేగోళపు సత్య నారాయణ హర్షం వ్యక్తం చేశారు.


## హుజురాబాద్ ఏరియా హాస్పిటల్ లో ముందస్తు బతుకమ్మ వేడుకలు



**హుజురాబాద్, అక్టోబర్ 8, ప్రజా జ్యోతి**

హుజురాబాద్ ఏరియా హాస్పిటల్ లో ముందస్తు బతుకమ్మ సంబరాలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. స్టెతస్కోప్ పట్టి నాడీ చూడాల్సిన వైద్యులు బతుకమ్మల చుట్టూ తిరుగుతూ ఆడి పాడిన తీరు పలువురిని ఆకట్టుకుంది. లయబద్ధంగా కోలాటం ఆడుతూ, పాటలు పాడుతూ, ఎంతో ఆనందోత్సాహాల మధ్య బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. ప్రకృతిని ఆరాధించే అతి పెద్ద వేడుక బతుకమ్మ పండుగ అని, ఇది భూమండలంలోనే ఒక తెలంగాణలోనే ప్రకృతిని ఆరాధించే గొప్ప వేడుక అని దవఖాన సూపరింటెండెంట్ రాజేందర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎంఓ సుధాకర్ రావు, ఏవో నారాయణరెడ్డి, హాస్పిటల్ ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

## వరద బాధితుల సహాయార్థం ఖని లో విరాళాల సేకరణ



**గోదావరిఖని, అక్టోబర్ 8, ప్రజాజ్యోతి**

ఖమ్మం జిల్లా వరద బాధితుల సహాయార్థం తెలంగాణ ఉద్యమ నిరుద్యోగ కళాకారులు గోదావరిఖని లో విరాళాలు సేకరించారు.మంగళవారం స్థానిక ప్రధాన చౌరస్తా నుండి లక్ష్మీ నగర్, కళ్యాణ్ నగర్, మేదర్ బస్తి, అశోక్ నగర్ లో విరాళాల సేకరించారు. అనంతరం పలువురు కళాకారులు మాట్లాడుతూ విరాళాల ద్వారా సేకరించిన మొత్తం డబ్బులను ముఖ్యమంత్రి సహాయ నిధికి అందించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో కళాకారులు గాజుల రమేష్,కాసర్ల రమేష్, దుబాసి శ్రీనివాస్, కోట మహేష్, దొబ్బేట పుష్పలత, శ్రావణి, చిలుక రమాదేవి, రాణి, సాహెన, చిలుక సమ్మయ్య, బొమ్మగా వంశీ, రవివర్మ, బాల శంకర్, పులిపాక బానయ్య, అంబాల సతీష్, ఎండి రజాక్, రాచర్ల రాజు, బియ్యాల తిరుపతి, వందల సంపత్, సింగరేణి సదానందం, బండి రమాదేవి, ఆరేపల్లి నాగరాజు, కన్నూరి రాజయ్య పాల్గొన్నారు.

## ఆది వరహాస్వామి హుండీ ఆదాయం రూ.7,29,879



**రామగిరి, అక్టోబర్ 8, ప్రజాజ్యోతి**

కమాన్ పూర్ మండల కేంద్రంలోని సుప్రసిద్ధ శ్రీ ఆది వరహాస్వామి ఆలయ హుండీ ఆదాయం రూ. 7,29,879 వచ్చినట్లు ఆలయ ఈవో కాంత రెడ్డి తెలిపారు. మంగళవారం ఆలయ ప్రాంగణంలోని కళ్యాణమండపంలో హుండీ లెక్కింపును జరిపారు. గత మూడు నెలలకు హుండీ లెక్కింపు నిర్వహించడం జరుగుతుంది. ఈ లెక్కింపులో తహసిల్దార్ వాసంతి, ఆలయ ప్రధానాచార్యులు కలకుంట్ల వరప్రసాద్ పరిశీలకులు శ్రీనివాస్ సిబ్బంది కల్వల సంతు మల్లేష్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# న్యాయవాదుల రక్షణ చట్టం అమలుకు కృషి

**– పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ వి నరేందర్ రెడ్డి**

**కరీంనగర్ బ్యూరో, అక్టోబర్ 8, ప్రజా జ్యోతి**



తెలంగాణ న్యాయవాదుల రక్షణ చట్టాన్ని తీసుకొచ్చేందుకు కృషి చేస్తానని పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ డాక్టర్ వి నరేందర్ రెడ్డి పేర్కొన్నారు..మంగళవారం రాజన్నసిరిసిల్ల జిల్లాలోని వేములవాడ, సిరిసిల్ల బార్ అసోసియేషన్ ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు..ఓటరు నమోదు పై వారికీ పలు సూచనలు చేశారు..ప్రతి ఒక్కరూ పట్టభద్రుల ఓటు నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు.. రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో తనకు మద్దతు ఇవ్వాలని కోరారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ న్యాయవాదుల ప్రధాన డిమాండ్ అయిన అడ్వకేట్ ప్రొటెక్షన్ యాక్ట్ అమలుకు తన వంతు కృషి చేస్తానని.. ఈ అంశము ఇప్పటికే ప్రభుత్వం దృష్టిలో ఉందని..ప్రతిపాదిత చట్టం త్వరలో వాస్తవరూపం దాల్చుతుందని ఆశిస్తున్నట్లు చెప్పారు.. అదే విధంగా యువ న్యాయవాదులకు 5వేల రూ గౌరవ వేతనం ఇచ్చే విధంగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని అన్నారు.. చాలా చోట్ల కోర్టులు అద్దె భవనాల్లో కొనసాగుతుందని కనీస మౌలిక సదుపాయాలు లేక న్యాయవాదులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పక్క భవనం కోసం తాను కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

# ప్రవక్త పై అనుచిత వ్యాఖ్యలు చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

**– కోరుట్ల మైనార్టీ నాయకులు ఆధ్వర్యంలో కోరుట్ల పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు**

**కోరుట్ల, అక్టోబర్ 8, ప్రజాజ్యోతి**



ప్రపంచ వ్యాప్తంగా కోట్లాది ముస్లింలు ఆరాధించే మహ్మద్ ప్రవక్త పై కొందరు అనుచిత వ్యాఖ్యలు చేయడం వల్ల ముస్లింల మనోభావాలు దెబ్బతిన్నాయి అలాంటి వ్యక్తులను కఠినంగా శిక్షించాలని మైనార్టీ నాయకుడు అన్వర్ సిద్ధికి, నయీమ్ లు పేర్కొన్నారు.మంగళవారం కోరుట్ల పట్టణంలో మైనార్టీ నాయకుల ఆధ్వర్యంలో ముస్లింల యువకులతో కలిసి కోరుట్ల పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. మహ్మద్ ప్రవక్త పై అవమానకర.. అనుచిత వ్యాఖ్యలు చేసిన ఉత్తరప్రదేశ్ ఘజియాబాద్ ప్రాంతానికి చెందిన దాస్న మందిర పూజారి యాతి నర్సింహ ఆనంద్ స్వామి, చోట నర్సంగానందన్ అనిల్ యాదవ్, రణసింగనందన్ గిరిజ మహారాజ్, నిరుభయానంద్ జీ, రామ్ స్వరూపనంద్ జీ లను కఠినంగా శిక్షించాలని, కోరారు. భవిష్యత్ లో ఇలాంటి వ్యాఖ్యలు ఎవరూ చేయకుండా చట్టం తీసుకొనిరవలన్నారు. భారతదేశం భిన్నత్వంలో ఏకత్వం గా ఉండాలన్నారు. దేశ ప్రజాస్వామ్యన్నీ కాపాడాలని.. రాజ్యాంగాన్ని రక్షించాలని కోరారు. దేశంలో కొందరు రాజకీయ ప్రయోజనాల కోసమో.. తమ వ్యక్తిగత గుర్తింపు కోసమో ఇలాంటి వ్యాఖ్యలు చేసి దేశ ప్రజల ఐకమత్యాన్ని విడదీయలని కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. భారత దేశం లౌకిక దేశమని తమ మతాన్ని ప్రేమించాలి ఇతరుల మతాన్ని గౌరవించడం ఇక్కడి సంప్రదాయం అన్నారు. దేశంలో కొందరు చీడ పురుగులు తయారై దేశ గౌరవాన్ని మంటగలుపు తున్నారని పేర్కొన్నారు. అనంతరం అనుచిత వాక్యాలు చేసిన వారిపై కోరుట్ల స్టేషన్ హౌస్ ఆఫీసర్ శ్రీకాంత్ కు ఫిర్యాదు చేశారు.ఈ కార్యక్రమంలో ముక్రం బైగ్, చాంద్, మ సూద్, స లాఉ ద్దీన్, సుజాయిత్ అలీ, రఫీ, అతీక్, జవీద్, ఇలాయస్ అహ్మద్, మైనార్టీ యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మహా అన్నదాన ప్రసాద వితరణ కార్యక్రమం



**జగిత్యాల్, అక్టోబర్ 8, ప్రజా జ్యోతి**

రాయికల్ మండలం సింగారావు పేట్ గ్రామంలో నవదుర్గ ఆధ్వర్యంలో మహా అన్నదాన ప్రసాద వితరణ కార్యక్రమానికి విచ్చేసిన దావ వసంత దుర్గాదేవి సన్నిధిలో కూర్చొని ప్రత్యేకమైన పూజలో పాల్గొన్నది. అమ్మవారి విగ్రహ దాత రొట్టె నరేష్ వర్షిణి మహా అన్నదాన ప్రసాద వితరణ కార్యక్రమానికి సహకరించిన దాతలు క్యాతం సాయి రెడ్డి –అంజలి, బర్కం మల్లేష్ –సౌమ్య, ఏనుగు విజయ్ – మానస, ముడపెల్లి వేణు ,క్యాతం కృష్ణారెడ్డి –మంజుల ,ఎడమల మనోజ్ – రజిత ,గొర్రె రాజేశం ,పుప్పాల రాజారెడ్డి – సుజాత, ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## అమ్మవారి కుంకుమ పూజలో పాల్గొన్న ఆడపడుచులు




**జగిత్యాల్, అక్టోబర్ 8, ప్రజా జ్యోతి**

రాయికల్ మండలం అల్లీపూర్ గ్రామంలో నేతాజీ యూత్ ఆధ్వర్యంలో దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఆడపడుచుల చేత భువనేశ్వర్ వేద పండితులు కుంకుమ పూజ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భువనేశ్వర్ వేద పండితులు మాట్లాడుతూ అంగరంగ వైభవంగా ప్రత్యేకమైన పూజలు చేస్తూ, కుంకుమ ఎరుపు రంగులో ఉంటుంది. మరియు స్వేచ్ఛత, బలం మరియు శక్తి సూచిస్తుంది. కుంకుమ సమర్పించడం ద్వారా, భక్తులు తమ జీవితంలోని అడ్డంకులు మరియు సవాళ్లను అధిగమించే శక్తిని మరియు ధైర్యాన్ని ప్రసాదించడానికి అమ్మవారి ఆశీర్వాదాన్ని కోరుకుంటారు. కుంకుమార్చన చేయడం వల్ల తమ కోరికలు నెరవేరుతాయని భక్తులు నమ్ముతారు. కుంకుమతో పూజ చేస్తే ఇంటికి పట్టిన దరిద్రం వదిలిపోవడమే కాదు.. లక్ష్మీదేవి కరుణ కటాక్షాలు సిద్ధిస్తాయని వేద పండితులు చెప్తున్నారు. ఈ కార్యక్రమంలో నేతాజీ యూత్ సభ్యులు భవాని దీక్ష పరులు మరియు అధిక సంఖ్యలో ఆడపడుచులు పాల్గొని అమ్మవారి ఆశీస్సులు తీసుకోవడం జరిగింది.

# దళిత బంధు రెండో విడత నిధుల కోసం సీఎంకు వినతిపత్రం

### రిజిస్టర్ పోస్ట్ ద్వారా ముఖ్యమంత్రి కి వినతి పత్రం

### జమ్మికుంట మాజీ జడ్పీటీసీ డాక్టర్ శ్రీరామ్ శ్యామ్




*జమ్మికుంట, అక్టోబర్ 8, ప్రజా జ్యోతి*

హుజురాబాద్ నియోజకవర్గంలో రెండోవ విడత దళిత బంధు నిధులు వెంటనే విడుదల చేయాలని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కి వినతి పత్రం రిజిస్టర్ పోస్టు ద్వారా పంపినట్లు జమ్మికుంట మాజీ జడ్పీటీసీ డాక్టర్ శ్రీరామ్ శ్యామ్ తెలిపారు..ఈ సందర్భంగా మాజీ జడ్పీటీసీ డాక్టర్ శ్రీరామ్ శ్యాయ్ మాట్లాడుతూ గత రాష్ట్రప్రభుత్వం హుజురాబాద్ నియోజకవర్గంలో దళిత బంధు పైలెట్ ప్రాజెక్టు గా ఏర్పాటు చేసి ప్రతి దళిత కుటుంబానికి 10 లక్షల రూపాయల చొప్పున నిధులను కేటాయించారని వారు గుర్తు చేశారు. కొంతమంది లబ్ధిదారులకు మాత్రమే 10లక్షలరూపాయలు మొత్తం నిధులు కేటాయించారని మిగతా కొంతమంది దళితకుటుంబాలకు కేవలం ఐదు లక్షల రూపాయలు మాత్రమే వారికి అందాయని, మిగిలిన ఐదు లక్షల రూపాయలు కేటాయించవలసిందిగా దళిత కుటుంబాలు కరీంనగర్ జిల్లాకు సంబంధించిన అధికారుల చుట్టూ ఎన్నిసార్లు తిరిగిన వారికి న్యాయం జరిగే లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు...దళిత కుటుంబాలు 5 లక్షల రూపాయలతో అనేక వ్యాపారలు కొనసాగిస్తున్నారని వాటి మూలంగా ఎక్కువ మొత్తంలో ఆదాయం రాకపోవడం మూలంగా వారు ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నారని వారు గుర్తు చేశారు.హుజురాబాద్ నియోజకవర్గం దళిత బంధు కుటుంబాలు రెండవ విడత నిధులను విడుదల చేయవలసిందిగా అనేకసార్లు రాస్తారోక అనేక కార్యక్రమాలు చేసినప్పటికీ కూడా అధికారులు స్పందించకపోవడం శోచనీయమని వారు ఆవేదన వ్యక్తం చేశారు...ఇప్పటికైనా రెండోవ విడత దళిత బంధు వెంటనే విడుదల చేయవలసిందిగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిని కోరినట్లు తెలిపారు....

# చైన్ స్నాచర్లు పట్టివేత



### రెండు ద్విచక్ర వాహనాలు, 105గ్రాముల బంగారం స్వాధీనం



*కరీంనగర్ క్రైం, అక్టోబర్ 8, ప్రజాజ్యోతి*



కరీంనగర్ రూరల్ సిఐ ఎ. ప్రదీప్ కుమార్ ఆధ్వర్యంలో మంగళవారం తీగలగుట్టపల్లి అమ్మ గుడి వద్ద నిర్వహించిన తనిఖీల్లో ముగ్గురు చైన్ స్నాచర్లు పట్టుబడ్డారు.ఈ సందర్భంగా స్థానిక ఏసీపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఏసీపీ వెంకటరమణ,సీఐ ఎ.ప్రదీప్ కుమార్ వివరాలు వెల్లడించారు.కరీంనగర్ లోని పలు పోలీస్ స్టేషన్ పరిదిలోగల సీతారాం పూర్,మెహర్ నగర్,నగునూర్,వావిలలపల్లి,గోపాల్ పూర్,జ్యోతినగర్,తీగలగుట్టపల్లిల శివారు ప్రాంతములలో ఒంటరిగా నడుచుకుంటూ వెళ్ళే మహిళలను టార్గెట్ గా చేసుకొని ఇటీవల చైన్ స్నాచింగ్ లకు పాల్పడ్డారు,మోటార్ సైకిల్ పై వచ్చి చైన్ స్నాచింగ్ లకు పాల్పడ్డ ఎలబోతారం గ్రామానికి చెందిన ఎడవెల్లి దీపక్,ఎడవెల్లి చందు, వెల్గాటూర్ మండలం సంకెనపల్లి గ్రామానికి చెందిన సింహరాజు నరేష్ లను అరెస్టు చేసినట్లు ఏసీపీ తెలిపారు,నిందితుల నుండి బంగారం కొనుగోలు చెసిన బంగారు షాప్ యజమాని అయిన సింహరాజు నరేష్ ను కరీంనగర్ లోని తన దుకాణంవద్ద పట్టుకొని అతడి నుండి 105.85 గ్రాముల బంగారమును రికవరీ చేసినట్లు తెలిపారు.అలాగే చైన్ స్నాచింగ్ లకు ఉపయోగించిన స్కూటీ (టీ ఎస్-02-ఎఫ్‌జె-6326),బుల్లెట్ మోటార్ సైకిల్ (టి ఎస్-22-జె-6452) ని నిందితుల నుండి స్వాధీన పరిచినట్లు పేర్కొన్నారు, నిందుతులను పట్టుకోవడంలో కృషి చేసిన ఇన్స్పెక్టర్ ఎ. ప్రదీప్ కుమార్,సబ్-ఇన్స్పెక్టర్ ఎ.లక్ష్మారెడ్డి, ఏఎస్ఐ ఎం. రాజయ్య,హెడ్ కానిస్టేబుల్ సల్లా ఉద్దిన్,మీసాల రమేష్ ,పీసీలు దయానంద్, కనకయ్య,శ్రీనులను ఏసిపి ప్రశంశిస్తూ అభినందించారు

# రోడ్డు నిర్మాణ పనులకు ఎమ్మెల్యే గంగుల భూమి పూజ



*కరీంనగర్ రూరల్, అక్టోబర్ 8, ప్రజాజ్యోతి,*

కొత్తపల్లి మండలంలోని నాగుల మల్యాల గ్రామం నుంచి నర్సింగాపూర్ కు వెళ్లే రోడ్డు నిర్మాణ పనులకు ఎమ్మెల్యే గంగుల కమలాకర్ మంగళవారం భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గంగుల కమలాకర్ మాట్లాడుతూ సుమారు రెండు కోట్ల రూపాయల నిధులతో నాగుల మల్యాల నుంచి నర్సింగాపూర్ వెళ్లే రహదారి నిర్మాణానికి నిధులు మంజూరు కాగా పనులు ప్రారంభించామన్నారు.ఈ రోడ్డు నిర్మాణంతో ప్రయాణికులకు ఇబ్బందులు లేకుండా పోతాయని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ,మాజీ సర్పంచులు,బీఆర్ఎస్ నాయకులు, ఆయా గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# సామూహిక కుంకుమ పూజలు



*తంగళ్ళపల్లి , అక్టోబర్ 8, ప్రజాజ్యోతి*

దేవి శరన్నవరాత్రులను పురస్కరించుకొని తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని మార్కండేయ దేవాలయంలో కమిటీ ఆధ్వర్యంలో సామూహిక కుంకుమ పూజలు నిర్వహించారు. కుంకుమ పూజలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ మార్కండేయ దేవస్థానంలో నవరాత్రులలో భాగంగా ప్రతిరోజు ఒక ప్రత్యేకమైన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. బుధవారం రోజున ప్రముఖ ప్రఖ్యాతి గాంచిన వేణుగాన విద్వాంసురాలు, తెలుగు నాట తొలి మహిళ ఫ్లూట్ కళాకారునిగా చరిత్ర లిఖించిన జయప్రద రామమూర్తి ప్రదర్శన ఉందని వెల్లడించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని దేవి కృపకు పాత్రులు కాగలరని కోరారు. ఇందులో రాపెల్లి ఆనందం, మచ్చ శ్రీనివాస్, సామల రమేష్, బండి జగన్, నాగరాజు, బీమని అశోక్, మధు, చందు, నవీన్ పాల్గొన్నారు.

# డీజిల్ పోసుకొని వ్యక్తి ఆత్మహత్యాయత్నం



*కొడిమ్యాల, అక్టోబర్ 8, ప్రజాజ్యోతి*

ఒంటిపై డీజిల్ పోసుకొని వ్యక్తి ఆత్మహత్యాయత్నం చేసిన సంఘటన స్థానికంగా కలకలం రేపింది.మండల కేంద్రానికి చెందిన నాంపల్లి చంద్రయ్య అనే వ్యక్తి అంగడి బజార్ చౌరస్తా వద్ద డీజిల్ పోసుకొని ఆత్మహత్య ప్రయత్నం చేయగా గమనించిన స్థానికులు వెంటనే అడ్డుకొని పోలీసులకు సమాచారం అందించారు.పోలీస్ స్టేషన్ కు కూత వేటు దూరంలో ఉండడంతో హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు అతడిని పోలీస్ స్టేషన్ కు తరలించడం జరిగింది.అయితే ఈ ఘటనపై స్థానిక ఎస్సై సందీప్ ను సంప్రదించగా అన్నదమ్ముల మధ్య ఉన్న ఆస్తి వివాదాల నేపథ్యంలో కులపెద్ద మనుషులను సంప్రదించగా వారు తనకు సహకరించడం లేదని,తన అన్నకు సహకరిస్తున్నారని క్షణికావేశంలో ఆత్మహత్య ప్రయత్నం చేసినట్లు ఎస్సై తెలిపారు.బాధితుని పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# పెరటి కోళ్ల పంపిణీ



*కోనరావు పేట, అక్టోబర్ 8, ప్రజాజ్యోతి*

రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలంలోని వట్టిమల్ల గ్రామం లో ఇందిరా మహిళ శక్తి కార్యక్రమంలో భాగముగా ఏర్పాటు చేసిన పెరటి కోళ్ల మదర్ యూనిట్ లో వున్న పెరటి కోళ్లను మండలంలోని పలు గ్రామాల్లో వున్న స్వశక్తి మహిళా సంఘం సభ్యులకు రాజన్న సిరిసిల్ల జిల్లా డిఆర్డివో శేషాద్రి, మంగళవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డిఆర్డిఓ శేషాద్రి మాట్లాడుతూ మదర్ యూనిట్ లో ఉన్న పెరటి కోళ్ల బరువు 250గ్రా నుండి 300గ్రాము లముల వరకు ఉన్నాయని, పెరటి కోళ్ల పెంపకం చేసే మహిళలు వాటి జాగ్రత్తగా పెంచుకోవాలని, వీటి ద్వారా మహిళలకు అదనపు ఆదాయం సమకూరుతుందళని , ప్రతి మహిళ 10 కోళ్లను అయినా పెంచుకోవాలని సూచించారు.ఇట్టి కార్యక్రమ ఏడిఆర్డీవో శ్రీనువాస్,ఏపీఎం రాకేష్, ఇందిరా మహిళ శక్తి డీపీఎం సుధారాణి, శ్రీనిధి ఆర్ఎం రాంనారాయణ,సిసి జనార్ధన్, బాలరాజు, రవి,రేణుక ,శంకర్, మహిళా సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# ఘనంగా మండల పరిషత్ కార్యాలయంలో బతుకమ్మ వేడుకలు



*సుల్తానాబాద్ , అక్టోబర్ 8, ప్రజా జ్యోతి*

అంగరంగ వైభవంగా సుల్తానాబాద్ మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం బతుకమ్మ వేడుకలను నిర్వహించారు వివిధ శాఖల మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్నారు. మహిళా కార్యదర్శులు సీఏలు ఏఎన్ఎంలు ఆశ కార్యకర్తలు తదితర మహిళలు పెద్ద ఎత్తున బతుకమ్మ పాటలు పాడుతూ సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మి రాజమల్లు బిరుదు కృష్ణ ఎంపీడీవో దివ్యదర్శనరావు ఏపీఎం శ్రీనివాస్ తో పాటు వివిధ మండలాల ఎంపీడీవోలు మండల ప్రజా పరిషత్, కార్యాలయ సిబ్బంది తో పాటు పలువురు పాల్గొన్నారు.

## మూడు ప్రభుత్వ కొలువులు సాధించిన యువకుడు



*తంగళ్ళపల్లి, అక్టోబర్ 8, ప్రజాజ్యోతి*

రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్ళపల్లి మండలం జిల్లెల్ల గ్రామానికి చెందిన దాసరి ప్రశాంత్ 2020లో జూనియర్ పంచాయతీ కార్యదర్శి గా జాబ్ సాధించి, విధులు నిర్వహిస్తూనే రైల్వే గ్రూప్ డి, ఎస్జిటి టీచర్, టీఎస్పీఎస్సీ గ్రూప్ 4 ఇలా మూడు ఉద్యోగాలు ఒకేసారి సాధించాడు. సొంత నోట్స్, రోజు ప్రిపరేషన్ వల్ల తను సక్సెస్ కాగలిగానని ప్రశాంత్ తెలిపాడు. ఒకేసారి మూడు ఉద్యోగాలు సాధించిన ప్రశాంత్ ను పలువురు గ్రామస్తులు అభినందించారు.

## జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కి నాలుగు రోజులు సెలవు




*జమ్మికుంట, అక్టోబర్ 8, ప్రజా జ్యోతి*

జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కి దసరా సందర్భంగా 4రోజులు సెలవులు ప్రకటించినట్లు వ్యవసాయ మార్కెట్ ఉన్నత శ్రేణి కార్యదర్శి రుద్రాక్షల మల్లేశం తెలిపారు..అక్టోబర్ 10న గురువారం దుర్గాష్టమి పండగ, 11న శుక్రవారం మహర్నవమి పండుగ 12న శనివారం విజయదశమి పండుగ, 13న ఆదివారం వారాంతపు సెలవు అనివరుసగా 4 రోజులు మార్కెట్ కు సెలవులు ప్రకటించారు. తిరిగి అక్టోబర్ 14న సోమవారం తిరిగి మార్కెట్ యదావిధిగా నిర్వహించబడునని ఉన్నత శ్రేణి కార్యదర్శి రుద్రాక్షల మల్లేశం అన్నారు.

## అమ్మవారిని దర్శించుకున్న చల్మెడ



*కోనరావు పేట, అక్టోబర్ 8, ప్రజాజ్యోతి*

రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం కేంద్రంతోపాటు నిమ్మపల్లి మల్కపేట గ్రామాల్లో శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా నెలకొల్పిన దుర్గామాత విగ్రహాలను బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇంచార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు దర్శించుకొని, ప్రజలందరికీ అమ్మవారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందస్తుగా మండల ప్రజలందరికీ బతుకమ్మ దసరా శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం దుర్గాదేవి మండపాల వద్ద ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.ఆయన వెంట సెస్ వైస్ చైర్మన్ దేవరకొండ తిరుపతి,మండల అధ్యక్షుడు మల్యాల దేవయ్య,సినియర్ నాయకుడు రాఘవ రెడ్డి,మాజీ సర్పంచులు గోపు పార్శరాములు,కదిరె శ్రీనివాస్,ఆరేలత మహేందర్,పోకల రేఖ, మాజీ ఉప సర్పంచ్ దొంతరవేణి శ్రీనివాస్, నిమ్మపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు వెంగలి తిరుపతి,నాయకులు గంగాసాని రమణారెడ్డి, చిట్నేని శివతేజ, కదిరే కిషన్ రెడ్డి, మండప నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# అవినీతిని దాచుకోవాడినికే అబద్ధపు దీక్ష

**–బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ఎందుకు చేయలేరు దీక్ష**

**–అధికార బలంతో అపుడు తప్పించుకున్నారు**




*మల్లాపూర్, అక్టోబర్ 8, ప్రజాజ్యోతి*

అవినీతిని దాచుకోవడానికి అబద్ధపు దీక్ష చేస్తున్నారని చైర్మన్ కి వచ్చిన నోటీసులకి సమాధానం చెప్పకుండా, సిర్పూర్ గ్రామ సహకార సంఘంలో గత మూడు రోజుల నుండి చైర్మన్ దీక్ష చేయడం విడ్డురంగా ఉందని సిర్పూర్ గ్రామ మాజీ సర్పంచ్ నల్ల బాపురెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో చేసిన అవినీతిపై అప్పటి అధికారి సత్యనారాయణ విచారణ చేసి అప్పటి సీఈఓ రెండు కోట్ల పదిహేను లక్షల రూపాయలకు చార్జి నోటీసిచ్చి సీఈఓ ని విధుల నుండి తొలగించి న్నట్లు గుర్తుచేశారు.దానితోపాటు చైర్మన్ కూడా అవకతవకలకు పాల్పడినట్లు 45 లక్షల అవినీతి జరిగినట్లు నిర్ధారించి రికవరీ చేయాలని నోటీసులు ఇచ్చారన్నారు.అప్పుడు బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు మీరు ఎలాంటి తప్పు చేయకపోతే అప్పుడే రెండు సంవత్సరాల క్రితం ఎలాంటి తప్పు చేయలేమని నిరూపించుకోవాలని ఎద్దెవచేశారు. అధికార బలం ఉపయోగించి ఆ నోటీసుని పక్కన పెట్టించుకున్నా పాపాన పోలేదు అని ప్రశ్నించారు.నిజాయితీ పరులైతే మీరు బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడే దీక్ష ఎందుకు చెయ్యలేరన్నారు.అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల ప్రభుత్వం కావున తప్పు చేసిన వారు ఏ పార్టీకి చెందిన ఎంత పెద్ద వారైనా రైతుల సొమ్మును దిగమింగిన వారి నుండి రికవరీ చేయాలని అధికారులను ఆదేశించారు. కావున దానిలో భాగంగానే ఇప్పటి డిసిఒ చేర్మెన్ చేసిన అవినీతిపై నోటిసులు ఇవ్వడంతో,సమాధానం చెప్పలేకనే ప్రజలను, రైతులను, ఖాతా దారులను తప్పదోవపట్టించడానికి ఈ దీక్ష చేస్తున్నారని హితావు పలికారు.పాత సీఈవో అమ్మినభూమి కొన్న రైతు ఎలేటి రాజారెడ్డి సంవత్సరం క్రితం అమ్మకపేట శివారు భూమిని వేలం ద్వారా 60 లక్షలకు కొనుగోలు చేసారని, ఆ భూమిని రైతుకు పట్టా చేయించే బాధ్యత మీదే కానీ ఇంతవరకు కనీసం ఆ భూమి కొలతలు కూడా చేయలేదు. అవినీతికి పాల్పడడంతో చైర్మన్ కి వచ్చిన నోటీసుల నుండి తప్పించుకోవడానికె రైతులను తప్పుదోవ పట్టించడానికి ఈ దీక్ష డ్రామా కు తెరలేపరన్నారు. కానీ మీ మాయమాటలకి మీరు చేసిన అవినీతికి రైతులు మిమ్మల్నినమ్మేపరిస్థితిలో లేరని, వచ్చిన నోటీసులకి కచ్చితంగా సమాధానం చెప్పాల్సినపరిస్థితి వస్తుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎలిటీ అంజన్న, గడ్డం శ్రీధర్ రెడ్డి, నల్ల శ్రీనివాస్, సోమ నాగార్జున రెడ్డి, ఏనుగు మాధవరెడ్డి, కోటరాజు, ఎలకుశ రాజేందర్, కొత్తూరు సంతోష్, రాజు నాయక్, కాసారం రాజు, సింగారి మహేందర్, అల్లపు గౌతమ్,దేవుడు గంగాధర్, కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పారిశుధ్య కార్మికులకు ప్రత్యేక కంటి పరీక్షల శిబిరం

*జమ్మికుంట, అక్టోబర్ 8, ప్రజా జ్యోతి*



జమ్మికుంట పట్టణంలోని ఏరియా హాస్పిటల్ లో స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమములో భాగంగా జిల్లా కలెక్టర్, జిల్లా వైద్యాధికారి ఆదేశాల మేరకు జమ్మికుంట మున్సిపల్ పరిధిలో గల పారిశుధ్య కార్మికులకు ప్రత్యేక కంటి పరీక్షల శిబిరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వావిలాల వైద్యాధికారిణి డాక్టర్ చందన ఆధ్వర్యంలో నిర్వహించారు.. కంటి పరీక్షల వైద్య శిబిరమునకు జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తాక్కళ్లపల్లి రాజేశ్వరరావు ముఖ్య అతిథి గా హాజరైనారు. ఈ క్యాంప్ ను ఉద్దేశించి చైర్మన్ గారు మాట్లాడుతూ, పారిశుధ్య కార్మికులందరూ ఈ అవకాశాన్ని ఉపయోగించు కొని, ప్రతి ఒక్కరు కంటి పరీక్షలు చేహించుకోవాలని కార్మికులకు సూచించారు...ఈ ప్రత్యేక కంటి పరీక్షల క్యాంప్ లో 34 మంది కార్మికులకు పరీక్షలు నిర్వహించారు... ఇందులో కంటి లోపల ఉన్న కంటి సమస్యలను గుర్తించి క్యాట రాక్ట్ కంటి పొరల సమస్యలు ఉన్న 5 గురికి కంటి ఆపరేషన్ కొరకు రెఫర్ చేశారు... ఈ కార్యక్రమములో జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కళ్లపల్లి రాజేశ్వరరావు, 26 వ వార్డ్ కౌన్సిలర్ దిడ్డి రాము, జమ్మికుంట ఏరియా హాస్పిటల్ సూపరిండెంట్ డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి, డాక్టర్ చందన, పారామెడికల్ ఒప్తాల్మిక్ ఆఫీసర్ జలెందర్, మున్సిపల్ మేనేజర్ రాజిరెడ్డి, హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్ రెడ్డి, హెల్త్ అసిస్టెంట్స్ మహేష్, నరేందర్, ఏఎన్ఎంలు రాధ, ఆశాకార్యకర్తలు, పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు...

## ఘనంగా సద్దుల బతుకమ్మ పండుగ



*కరీంనగర్ రూరల్, అక్టోబర్ 8, ప్రజాజ్యోతి*

కొత్తపల్లి మండలం ఆసిఫ్ నగర్ గ్రామంలో మంగళవారం సద్దుల బతుకమ్మ పండుగ మహిళలంతా ఆనందోత్సవంగా ఆటపాటతో ఉత్సాహంగా జరుపుకున్నారు.నూతన దుస్తులను ధరించి ప్రధాన కూడళ్ల వద్ద బతుకమ్మ ఆటలు ఆడారు.బంగారు బతుకమ్మ ఉయ్యాలో కలవారి కోడలు ఉయ్యాలో గౌరమ్మ గౌరమ్మ ఉయ్యాలో అంటూ ఆడిపాడారు.యువతులు,మహిళలు,చిన్నారులు దాండియా,కోలాటాలు ఆడారు.పల్లెలు పూల వనాన్ని తలపించాయి.వాడవాడల్లో బతుకమ్మ పండుగ ఘనంగా నిర్వహిస్తూ గ్రామ పరిధిలోని చెరువులో బతుకమ్మలను మహిళలు నిమజ్జనం చేశారు.ఈ కార్యక్రమాల్లో కొత్తపెల్లి మాజీ ఎంపీపీ పిల్లి శ్రీలత–మహేష్, అయా గ్రామాల సర్పంచ్ లు, ఎంపీటీసీలు,నాయకులు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## జోన్ -దుర్గామాత ను దర్శించుకున్న యువ నాయకుడు చిందం మహేష్



*రామగిరి, అక్టోబర్ 8, ప్రజాజ్యోతి*

రామగిరి మండలం లోని సెంటినరి కాలనీ టౌన్ జోన్ –1 శ్రీ దుర్గా గాయత్రి సేవా సమితి ఆధ్వర్యంలో దుర్గామాత దేవి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అమ్మవారిని దర్శించుకున్న పన్నూర్ మాజీ ఎంపీటీసీ చిందం మహేష్.రామగిరి మండలం లోని సెంటినరి కాలనీ టౌన్ లో జోన్ –1 శ్రీ గాయత్రి సేవా సమితి ఆధ్వర్యంలో దుర్గామాత దేవి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి, దుర్గా మాత ఆశీస్సులతో పన్నూర్ గ్రామ ప్రజలు సుఖశాంతులతో సుభిక్షంగా ఉండాలని అమ్మవారిని కోరుకోవడం జరిగింది. అనంతరం అన్నదాన కార్యక్రమం పాల్గొన్న పన్నూర్ తాజా మాజీ ఎంపీటీసీ చిందం మహేష్. ఈ కార్యక్రమంలో శ్రీ దుర్గా గాయత్రి సేవా సమితి కమిటీ సభ్యులు, భక్తులు మరియు అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.